


శ్రీవారి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారిని రాష్ట్రమంత్రి ధర్మాన ప్రసాదరావు, తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శనసమయంలో వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. టిటిడి ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శనఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం తెలంగాణ ఎమ్మెల్యే హనుమంతరావు మీడియాతో మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలు పోటీతత్వంతో ముందుకు వెళ్ళి అభివద్ధిని సాధించాలన్నారు.

క్యాన్సర్ కేర్ కేంద్రంగా తిరుపతి



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: క్యాన్సర్ రోగులకు అత్యాధునిక చికిత్సా పద్ధతులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటుగా వారికి చేరువలో ఆ సేవలను అందించడమే లక్ష్యంగా క్యాన్సర్ చికిత్స కోసం తిరుపతిని అతిప్రధానమైన కేంద్రంగా నిలుపడాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంది. ఈ దిశగా అతిప్రధానమైన ముందడుగు వేస్తూ, అత్యాధునిక క్యాన్సర్ కేర్ కేంద్రంగా బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ (బీఐఓ)ను ప్రారంభించింది. ఇక్కడ జెనోమిక్స్, వ్యక్తిగత సంరక్షణ లక్ష్యిత చికిత్సలు అందిస్తారు. బిఐఓలో విస్తత శ్రేణిలో నివారణ, సర్జికల్, వైద్య, రేడియేషన్ ఆంకాలజీ సేవలను అందిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ చికిత్స సదుపాయాలతో బిఐఓ అనుసంధానించబడటంతో పాటుగా సమగ్రమైన, అత్యాధునిక చికిత్స అవకాశాలను చేరువచేస్తుంది. అదనంగా, క్యాన్సర్ చికిత్సలో పల్లియేటివ్ కేర్ ఆవశ్యకతను గుర్తించి శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) ఓషౌండేషన్ కోర్సును పల్లియేటివ్ కేర్‌ను పల్లియం ఇండియా భాగస్వామ్యంతో రాబోయే నెలలో ప్రారంభించనున్నారు. ప్రారంభంలో 30 పడకలతో పల్లియేటివ్ కేర్ సెంటర్‌ను ప్రారంభించనున్నారు.ఏపీ ప్రభుత్వం, రోషీ ఫార్మా సంయుక్తంగా భారీస్థాయిలో వర్క్‌షాపను రొమ్ము క్యాన్సర్‌కు మెరుగైన చికిత్సను తిరుపతిలో అందించేందుకు వీలుగా శనివారం 12 నవంబర్ 2022న నిర్వహించింది. దీనిద్వారా సామర్థ్య నిర్మాణం, అవగాహన విస్తరించడం, రాష్ట్రంలో క్యాన్సర్ కేర్ వ్యవస్థను బలోపేతం చేయడం చేయనుంది. ఈ వర్క్‌షాప్‌కు దాదాపు 200మంది ఆరోగ్య సంరక్షణ నిపుణులు హాజరయ్యారు. దీనిద్వారా రొమ్ము క్యాన్సర్ నిర్వహణలో లక్ష్యిత చికిత్సావకాశాల పట్ల చర్చను చేశారు.ఏపీ ప్రభుత్వంతో రోషీ ఫార్మా చేతులు కలపడంతో పాటుగా రాష్ట్రంలో క్యాన్సర్ కేర్ వ్యవస్థను బలోపేతం చేయడానికి అవసరమైన మద్దతును అందిస్తుంది. దీనితో పాటుగా డాక్టర్లకు అవసరమైన శిక్షణనూ అందిస్తుంది. ఈవర్క్‌షాప్‌తో క్యాన్సర్ నిర్వహణ చికిత్సలో అంతరాలను పూరిస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ఈ వర్క్‌షాప్‌లో వీడియో ద్వారా మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, హెల్త్‌మెడికల్, ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ జీఎస్ నవీన్ కుమార్ బీ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పరిశ్రమ మరియు విద్యా రంగానికి చెందిన ఇతర నిపుణులలో డాక్టర్ బి వెంగమ్మ, డైరెక్టర్ వీసీ, శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఎంఎస్ హరేంద్రి ప్రసాద్, సీఈఓబి డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్, డాక్టర్ జీవీఎస్ మూర్తి, డైరెక్టర్, ఐఐపీహెచ్, హైదరాబాద్ సైతం పాల్గొన్నారు.

శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



ప్రజాశక్తి- తిరుచానూరు

శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి, జెఈవో వీరబ్రహ్మం పాల్గొన్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహించారు. అనంతరం ఉదయం 6 నుండి 9 గంటల వరకు కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితోశుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణంతో పాటు పలు సుగంధద్రవ్యాలు కలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. ఈకారణంగా కల్యాణోత్సవం, ఊంజల్‌సేవను రద్దు చేశారు.

20 నుండి బ్రహ్మోత్సవాలు

శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబరు 20 నుండి 28వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఇందుకోసం నవంబరు 19వ తేదీన ఉదయం లక్షకుంకుమార్చన, సాయంత్రం అంకురార్పణ నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు ఆలయ మాడ వీధుల్లో వాహనసేవలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఏఈవో ప్రభాకర్‌రెడ్డి, ఆగమసలహాదారు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ శేషగిరి, మధు, ఏవీఎస్ఓ శైలేంద్ర బాబు, వి.ఐ.రామ్మోహన్, ఆలయ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ అశోక్, దాము ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

25 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): తిరుపతి జిల్లా చంద్రగిరి, రైల్వేకోడూరు పరిధిలలో 25ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఒక స్మగ్లర్‌ను అరెస్ట్ చేశామని టాస్క్‌ఫోర్సు పోలీసులు తెలిపారు. మంగళవారం టాస్క్‌ఫోర్సు ఎస్పీ మేడా సుందరరావు మాట్లాడుతూ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ టాస్క్‌ఫోర్స్ బందాలు సోమవారం రాత్రి నుంచి కూంబింగ్ చేపట్టారని తెలిపారు. రిజర్వు ఇనస్పెక్టరు చిరంజీవులు ఆధీనంలోని బందాలు రైల్వే కోడూరు సానిపాయ బేస్ క్యాంపు నుంచి వానరాసపల్లి, చిన్నాన్న చెరువు, పులిబోను మీదుగా కూంబింగ్ చేపట్టారన్నారు. అలాగే చిన్నతోపుకోన వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలతో తారసపడగా వారిని చుట్టుమెట్టే యత్నం చేయడంతో స్మగ్లర్లు దుంగలు పడేసి పారిపోయారని, తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన గోవిందస్వామి (42)ని పట్టుకున్నారని తెలిపారు. అనంతరం ఆప్రాంతంలోని 10ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా రిజర్వు ఇనస్పెక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి బందం చంద్రగిరి బాకారాపేట వద్ద కూంబింగ్ చేస్తుండగా నాగపట్ల బీట్ అన్నదమ్ముల బండ, కరివేపాకులకోన వద్ద కొంతమంది ఎర్రచందనం దుంగలతో తారసపడ్డారని, టాస్క్ ఫోర్సు పోలీసులను చూడగానే వారు దుంగలు పడేసి పారిపోయారని తెలిపారు. ఆ ప్రాంతంలో 15 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారని, మొత్తం 25దుంగలు 627కిలోలు ఉండగా, వీటి విలువు రూ. 60లక్షలు ఉంటుందని ఎస్పీ తెలిపారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.



స్వాధీనం చేసుకున్న ఎర్రచందనంను, స్మగ్లర్‌ను చూపుతున్న పోలీసులు

కెవిపిఎస్ నగర కమిటీ ఎన్నిక

అధ్యక్షులు వి.బాలాజీ, కార్యదర్శి ఎన్.చైతన్య



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: కులం వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) సర్వసభ్య సమావేశం నేడు యశోదనగర్‌లోని, ఎంబీ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం నగరకార్యదర్శి టి.సుబ్రమణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ఏర్పడిన ఎస్సీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి ఉపాధి లేకుండా చేశారని విమర్శించారు. కులవివక్షకు వ్యతిరేకంగా అందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఈనెల 21వ తేదీ శ్రీకాళహస్తిలో జరిగే కెవిపిఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కెవిపిఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు. ఎండి శ్రీనివాసులు, అధ్యక్షులు వి.బాలాజీ, కార్యదర్శి ఎన్.చైతన్య, ఉపాధ్యక్షులు అన్నపూర్ణ, శేషయ్య, వెంకటేష్, సహాయ కార్యదర్శులు రఘు, విశ్వనాథం, ఏకాంబరం, కోశాధికారి పి.మునిరామయ్య, కమిటీ సభ్యులు గురవమ్మ, రెడ్డమ్మ, ధనమ్మ, రీత, వెంకటేష్, సురేష్, చిరంజీవి, బాలయ్య, ప్రకాష్, హరీష్ లను ఎన్నుకున్నారు.

రోడ్డు నిర్మాణపనులు త్వరగా పూర్తిచేయండి



ప్రజాశక్తి- తిరుపతిటౌన్: గొల్లవాణిగుంట రోడ్డు నిర్మాణపనులు త్వరగా పూర్తిచేయాలని కమిషనర్ అనుపమ అంజలి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి గొల్లవాణిగుంట రోడ్డు నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టిడిఆర్ ఇచ్చిన స్థలాల్లో ఉన్న నిర్మాణాలను వెంటనే తొలగించాలన్నారు. ఒక సైడ్ సిసిరోడ్డు అయినా త్వరగా పూర్తిచేస్తే వాహనాలరాకపోకలకు అడ్డంకులు తొలగిపోతాయన్నారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి రోడ్డుకు అడ్డంగా ఉన్న కరెంట్‌పోల్స్ తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారంలోపు ఒక సైడ్ రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ ఉమాఅజయ్, అదనపు కమిషనర్ సునీత, డీఈ విజయ కుమార్‌రెడ్డి, ఏసిపి షణ్ముగం, టిపిబిఓ జగదీష్, తదితరులు ఉన్నారు.

డీ అడిక్షన్ సెంటర్‌ను తనిఖీ చేసిన కమిషనర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: మత్తు వ్యసనపరుల మార్పుకై స్థానిక కెనడి నగర్‌లో ఏర్పాటు చేసిన మత్తుపదార్థాల వ్యసన నిర్మూలన కేంద్రం (డిఅడిక్షన్ సెంటర్)ను నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి మంగళవారం తనిఖీ చేశారు. ఎంత మందికి కౌన్సెలింగ్ ఇస్తున్నారు. ఎంతమంది డాక్టర్లు ఉన్నారు, వ్యసనపరులను ఏవిధంగా గుర్తిస్తున్నారు, ఏ మందులు వాడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఒక డాక్టర్, ఇద్దరు కౌన్సిలర్లు ఉన్నారని, డి ఆడిక్షన్ సెంటర్ ఆధ్వర్యంలో నగరంలోని పలు చోట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని హెల్త్‌ఆఫీసర్ డాక్టర్ హరికష్ణ తెలిపారు. ఈ సెంటర్‌కు ప్రత్యేకంగా ఒక టోల్ ఫ్రీనంబర్ ఏర్పాటు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అలాగే మరిన్ని ఎక్కువ క్యాంపులు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఏ మందులు ఇస్తున్నారు, ఎంతమందికి కౌన్సెలింగ్ ఇస్తున్నారనే విషయాలు రికార్డ్ చేసి పెట్టాలన్నారు. ఏఏ మందులు కావాలని ఒక లెటర్ ఇస్తే పైఅధికారులకు పంపి తెప్పించుకుందామన్నారు. ఈసెంటర్ ద్వారా ఎంతోమంది వెలుగులు నింపేలా అందరూ కషి చేయాలన్నారు. కమిషనర్ వెంట డాక్టర్ ఆషా, కౌన్సిలర్లు షకిల, పవన్ తదితరులు ఉన్నారు.

ఆచార్య శ్రీనివాసన్ సేవలు అమోఘం

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని గణితశాస్త్ర విభాగపు విశ్రాంత ఆచార్యులు వంగిపురం శ్రీనివాసన్ సేవలు ఆమోఘమని సహ అధ్యాపకులు ఆచార్య హనుమంతచారి, నాగముని రెడ్డి అన్నారు. మంగళవారం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని గణిత విభాగంలో ఆచార్య శ్రీనివాసన్ సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఆచార్య రామకష్ణప్రసాద్, భాస్కర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, ఆచార్య పిళ్లై, ఆచార్య సుగుణమ్మ డాక్టర్ భారతి, డాక్టర్ జయసుబ్బారెడ్డి, డాక్టర్ సుధాకరయ్య, పరిశోధకులు, అకడమిక్ కన్సల్టెంట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాగర్ పనులు త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

డిసెంబర్‌లో అందుబాటులోకి తీసుకురండి : మేయర్



సాగర్ పనులు పరిశీలిస్తున్న మేయర్ శిరీషా

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం వినాయకసాగర్ వద్ద జరుగుతున్న అభివద్ధి పనులను పరిశీలించారు. స్మార్ట్‌సిటీలో భాగంగా బొంతాలమ్మ ఆలయం వద్ద గల వినాయకసాగర్ అభివద్ధి పనులను పరిశీలించారు. హుస్సేన్‌సాగర్ తరహాలో వినాయకసాగర్ అభివద్ధి ధీటుగా ఉండాలన్నారు. అలాగే వినాయకసాగర్ చుట్టుపక్కల చూపరులకు ఆకట్టుకునే విధంగా సుందరీకంగా ఉండేవిధంగా చూడాలన్నారు. వినాయకసాగర్ పనులు త్వరగా పూర్తి చేయడం కోసం ఎక్కువ మంది మనుషులను పెట్టితే పనులు తొందరగా పూర్తవుతాయని, డిసెంబర్‌లో అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. డివైడర్‌లో అందమైన చెట్లు ఉండాలని అలాగే సాగర్ గట్టుచుట్టూ చదును చేసి ప్లాన్‌ప్రకారం చెట్లు, పచ్చటి గడ్డి లాన్ ఏర్పాటు చేయాలన్నారు. చుట్టూ లైటింగ్ ఏర్పాటు చేయాలని, సందర్శకులకు హోటల్స్, వాకింగ్, సైక్లింగ్‌కు, స్విమ్మింగ్ పూల్‌కు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. పనులు వీలైనంత త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. చుట్టూ పచ్చనిచెట్లను పెంచడం ద్వారా మరింత అందంగా ఉంటుందని తెలియజేశారు. డిసెంబర్ మొదటివారం లోపల పనులు పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్లకు మేయర్ శిరీష ఆదేశించారు.అనంతరం కరకంబాడి రోడ్డు, బొంతాలమ్మ గుడి సమీపంలో నిర్మిస్తున్న షాపింగ్మాల్ ని పరిశీలించి త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మీడియా అడిగిన ప్రశ్నలకు మేయర్ సమాధానమిస్తూ తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ ఏర్పాటు అయినప్పటి నుండి నగరంలో అభివద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నదని అందులో భాగంగా షాపింగ్ కాంప్లెక్స్ కూడా పూర్తిచేసి త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు. తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్‌రెడ్డి తిరుపతిని అభివద్ధిపథంలో పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని ఈసందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో మేయర్ శిరీషతో పాటు ఎస్ఈ.మోహన్, ఎంఈ చంద్రశేఖర్, కాంట్రాక్టర్లు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జీవ రసాయనశాస్త్రంలో పరిశోధనలు చేపట్టాలి


ఎస్వీయూ రెక్టార్ ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి

ప్రజాశక్తి-క్యాంపస్: జీవ రసాయన శాస్త్రం, మాలిక్యులర్ బయాలజీ అంశాల్లో వస్తున్న నూతన పోకడలపై పరిశోధనలు చేపట్టాలని శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొఫెసర్ వి.శ్రీకాంత్‌రెడ్డి కోరారు. గత రెండు రోజులుగా యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగం చేపట్టిన వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం ఎస్వీయూ సెనేట్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా రెక్టార్ ప్రొఫెసర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీలో సైన్సు పరిశోధనలు విస్తతంగా జరిగాయని.. అనేక పరిశోధనా ప్రాజెక్టులు, జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, ప్రఖ్యాత జర్నల్స్‌లో పరిశోధన పత్రాల ప్రచురణ, పేటెంట్లు, వివిధ ప్రాముఖ్యత గల అంశాలపై పుస్తకాల ప్రచురణ వంటి ఎంతో స్ఫూర్తిదాయక ప్రగతిని సైన్స్ పరంగా యూనివర్సిటీ సాధించిందన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో యూనివర్సిటీ ఎంతో ఉన్నత గుర్తింపును సంతరించుకుందని తెలిపారు. వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించిన కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ బాలాజీని ప్రత్యేకంగా అభినందించారు. హెచ్ సీయూ వీసీ బీజేరావు మాట్లాడుతూ సైన్స్ పరిశోధనలకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలను అందిస్తోందన్నారు. ఈ వనరులను సద్వినియోగం చేసుకొని నాణ్యత గల పరిశోధనలు చేయాలని శాస్త్ర వేత్తలు, పరిశోధకులను కోరారు. సీడీఎఫ్‌డీ డైరెక్టర్ తంగరాజ్ మాట్లాడుతూ బయోకెమిస్ట్రీ మాలిక్యులర్ బయాలజీ అంశాల్లో పరిశోధనకు తాము తమ సంస్థ ద్వారా అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామన్నారు. వర్క్‌షాప్‌కు హాజరైన ప్రతినిధులకు నిర్వాహకులు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ ప్రొఫెసర్ రాజగోపాల్, సైన్స్ కాలేజీ ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, సీనియర్ ప్రొఫెసర్లు యస్ డీ యస్ మూర్తి, ఓవీఎస్ రెడ్డి, అప్పారావు, త్యాగరాజు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, వివిధ ప్రాంతాల ప్రతినిధులు, పాల్గొన్నారు.



తిరుపతిలో సిజిహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిందిగా

ఎంపిని కలిసిన కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు



ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: తిరుపతి ఎంపీ కార్యాలయంలో ఎంపి గురుమూర్తిని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కలిసి తిరుపతిలో సిజిమెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిందిగా ఎంపిని కోరారు. ఈ జిల్లాలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన పోస్టల్, బ్యాంకింగ్, ఆర్ఎంఎస్, సీపీడబ్ల్యూడీ, సెంట్రల్ ఎక్సైజ్, ఆదాయపన్ను, కేంద్రీయ విద్యాలయ, ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్, సెంట్రల్ ఇంటిలిజెన్స్ తదితర సంస్థలలో దాదాపు 15వేల మంది కేంద్ర ప్రభుత్వ సంస్థాగత ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు పదవీ విరమణ పొందినవారు ఉన్నారని చెప్పారు. వారికి సరైన వైద్యం, రెఫరల్ వైద్యసౌకర్యాలను పొందేందుకు సిజిహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ అందుబాటులో లేకపోవడంతో తీవ్రఇబ్బందులకు గురవుతున్నామని ఎంపీకి తమ సమస్యను తెలియజేసారు. అనంతరం ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేవలం విజయవాడ, నెల్లూరు, విశాఖపట్టణం, గుంటూరుకి మాత్రమే పరిమితమైన సిజిహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్‌లు రాయలసీమ జిల్లాలకు కేంద్రబిందువైన మరియు కొత్తగా ఏర్పడ్డ తిరుపతి జిల్లాలో సిజిహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ గతంలోనే కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ గారి దష్టికి తీసుకు వెళ్లి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. తదుపరి తన ఢిల్లీ పర్యటనలో మరో మారు పూర్తిస్థాయి నివేదికతో మరోమారు ఆయనని కలిసి సమస్యను వివరించి ఏర్పాటుకు మార్గం సుగమమయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలియజేసారు.

రుయా చిన్నపిల్లల ఆసుపత్రిలో శిశు మరణాలపై విచారణ జరిపించండి

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం డిమాండ్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: రుయా చిన్నపిల్లల ఆసుపత్రిలో సరైన వైద్యం అందక, ప్రతిరోజు శిశు మరణాలు ఉండడం వల్ల సిపిఎం ఆందోళన వ్యక్తం చేసింది. శిశు మరణాలపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వెంటనే విచారణ జరిపి, బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం ఒక ప్రకటనలో నేడు డిమాండ్ చేశారు. గత ఏడునెలలలో దాదాపు 500మంది పైగా ఆసుపత్రిలో వైద్యం అందక చిన్నపిల్లలు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులు సకాలంలో స్పందించకపోవడం, నిర్లక్ష్యం కారణంగానే మరణాలు సంభవిస్తున్నాయని బాధితులు ఆరోపిస్తున్నట్లు తెలిపారు. రాత్రివేళలో డాక్టర్లు సక్రమంగా అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు. వైద్యపరీక్షలు చేయించుకోవడం కోసం చిన్నపిల్లల ఆసుపత్రి నుండి రుయా పరిపాలన భవనం వద్దకి వెళ్లి రావడం వల్ల కూడా మరణాలకు కారణమన్నారు. వైద్యపరీక్ష పరికరాలను చిన్నపిల్లల ఆసుపత్రిలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. శిశుమరణాలపై మానవ హక్కుల కమిషన్‌కి ఫిర్యాదు చేస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చిన్నపిల్లల ఆసుపత్రిలో నిరంతరం డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా, మెరుగైన వైద్యం అందించే విధంగా, వైద్యపరీక్ష పరికరాలను అందుబాటులో ఉండేవిధంగా, నిరంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో సిపిఎం ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు భీమినేని మునికష్ణ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక తిరుపతిలోని జీవకోన దగ్గర క్రాంతినగర్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాశ్య విద్యాలయ అనాధ బాలికల వసతి సముదాయం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ సేవ చేయడంలో ఉన్న సంతప్తి ఎందులోనూ లేదన్నారు. వర్షాకాలాన్ని దష్టిలో ఉంచుకుని నిరుపేదలైన బాలికలకు తిరుపతి లయన్స్ క్లబ్ తరఫున ఉచితంగా గొడుగులు, దుప్పట్లు, టవళ్ళు, స్టేషనరీ, బిస్కెట్లు తదితర వస్తువులు ఉచితంగా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మునికష్ణ నాయుడు, కార్యదర్శి చిత్రమోహన్, ట్రెజరర్ ముబారక్ బాషా, డిస్టిక్ క్యాబినెట్ అడిషనల్ సెక్రటరి రాజేంద్రప్రసాద్, సభ్యులు మోహన్ సుందరం, లోకేష్ బాబు, సాకం కష్ణమూర్తి వసతి సముదాయం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఓటరు క్షేత్రస్థాయి పరిశీలన

ఈనెల 18 నాటికి పూర్తి చేస్తాం: డిఆర్‌ఓ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: చిత్తూరు నెల్లూరు ప్రకాశం పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ పరిధిలో జిల్లాలో ఏడు నియోజకవర్గాలకు సంబంధించి ఇప్పటి వరకు పట్టభద్రుల ఓటర్లకు 99051 మంది నమోదు, ఉపాధ్యాయ ఓటర్లుగా 5847 మంది చేసుకున్నారని మరో మూడురోజుల్లో క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేస్తామని జిల్లా రెవెన్యూ అధికారి మరియు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి శ్రీనివాసరావు వివరించారు. మంగళవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రధానఎన్నికల అధికారి ముఖేష్ కుమార్‌మీనా విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో అన్నిజిల్లాల ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులతో ఎంఎల్‌సి ఓటర జాబితా సిద్ధంపై పలుసూచనలు జారీచేయగా జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా రెవెన్యూ అధికారి, ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి పాల్గొన్నారు. డీఆర్‌ఓ వివరిస్తూ ఇప్పటివరకు అందిన ఆన్‌లైన్ /ఆఫ్ లైన్ దరఖాస్తులను పరిశీలిస్తున్నామన్నారు. తప్పనిసరి బూత్‌లెవల్ అధికారి ప్రతి దరఖాస్తు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని, పొరపాట్లకు తావులేకుండా జాబితాసిద్ధం చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఎన్నికల డిటి పవన్‌కుమార్ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌ఓ

'శ్రీచైతన్య'లో నాసా కిట్ల పంపిణీ



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శ్రీచైతన్య టెక్నో స్కూల్ ఐపిఎల్ బ్రాంచ్‌లో విద్యార్థులకు నాసా కిట్లను ప్రిన్సిపల్ అన్నపూర్ణ పంపిణీ చేశారు. సామాజిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు నూతన ఆవిష్కరణ వైపు అడుగులు వేయాలని ఏజీఎం సురేష్ అన్నారు. మంగళవారం శ్రీచైతన్య స్కూల్ ఐపిఎల్ బ్రాంచ్ ప్రిన్సిపల్ అన్నపూర్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏజీఎం సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో-ఆర్డినేటర్ బాలాజీ, ఏఓ రవిబాబు, డీన్, ఐపిఎల్ ఇన్‌చార్జ్, సి బ్యాచ్ ఇన్‌చార్జ్, సివిల్స్ ఇన్‌చార్జ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ పథకాలు



ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే గడపగడపకు మన ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సోదరులు రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిండ్ర మండలం నెట్టేరి సచివాలయం పరిధిలోని నెట్టేరి ఎస్టీకాలనీ, నెట్టేరి, బీసీ కాలనీ, ఏపడబ్ల్యు గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నెట్టేరి ఎస్టీ కాలనీలో నివాసం ఉంటున్న కన్నెమ్మ శేఖర్ దంపతులకు, చెంచమ్మ అన్నామలై, బాబు కుటుంబాలకు రోజా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో నిండ్ర మండల వైఎస్సీపీ నాయకులు శ్యామ్‌లాల్, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరులోని గ్రంథాలయంలో 55వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం పుస్తక ప్రదర్శన నిర్వహించినట్లు గ్రంథాలయాధికారిణి మీనాకుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, బాలల సాహిత్యం, మ్యాథ్స్, సైన్సు, విజ్ఞాన సంబంధించిన పుస్తకాలు, భారతం, భగవత్ రామాయణం పుస్తకాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు విజయనాగు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనపై ర్యాలీ



ప్రజాశక్తి- దొరవారిసత్రం: తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల కేంద్రంలో మంగళవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దొరవారిసత్రం గ్రామ వీధుల్లో తిరుగుతూ స్పర్శలేని మచ్చలు గుర్తిద్దాం... వ్యాధి నిర్మూలనకు కృషి చేద్దాం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. నవంబర్ 15 నుంచి డిసెంబర్ ఐదో తేదీ వరకు ఇంటింటికీ వెళ్లి కుష్టు వ్యాధిపై ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి తెలిపారు. సర్వే నిర్వహించే సమయంలో అనుమానం ఉన్న వ్యక్తులను ఆసుపత్రికి పంపాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ చైతన్య, హెల్త్ సూపర్‌వైజర్స్, ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్‌ఎం, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో రక్తదాన శిబిరం



ప్రజాశక్తి-వరదయ్యపాళెం: దేశవ్యాప్త 'స్వచ్ఛత పక్వాడ' సంబరాల్లో భాగంగా శ్రీసిటీ సెజ్ డీసీ కార్యాలయ అధికారులు మంగళవారం శ్రీసిటీ, నెల్లూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీతో కలిసి స్థానిక బిజినెస్ సెంటర్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సమక్షంలో సెజ్ డెవలప్‌మెంట్ కార్యాలయ స్పెషల్ ఆఫీసర్ ఎస్.మధుబాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అసిస్టెంట్ డెవలప్‌మెంట్ కమిషనర్ డీఎస్ఎన్ రావు, అథరైజ్ ఆఫీసర్ కె.రామారావు, ప్రివెంటివ్ ఆఫీసర్ భరత్‌కుమార్ పాల్గొన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు శ్రీసిటీ సెజ్ పరిధిలోని వివిధ పరిశ్రమలకు చెందిన 180 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ పీఆర్వో ఎం.మధుసూదనరావు, శ్రీసిటీ ఫౌండేషన్ ప్రతినిధులు, శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్, సెక్యూరిటీ చీఫ్ రమేష్, శ్రీసిటీ ఫౌండేషన్ మేనేజర్ సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు



ప్రజాశక్తి- తిరుచానూరు: శ్రీపద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రభుత్వ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు దర్శించుకున్నారు. వారికి ఆలయ సూపరింటెండెంట్ శేషగిరి, ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమ సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం వేదాశీర్వాద మండపంలో వేదపండితులు వేదాశీర్వచనము చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

మహిళా పక్షపాతి.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



ప్రజాశక్తి-సత్యవేడు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళ పక్షపాతి అని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అలిమేలుమంగాపురం గ్రామంలో సర్పంచ్ శిరీష శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. పార్టీలకతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పాదయాత్రతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదల కష్టాలను తెలుసుకొని నవరత్నాలను అమలు చేస్తున్నట్లు గుర్తుచేశారు. జెడ్పీటీసీ విజయలక్ష్మి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసిన ఘనత జగనన్నకు మాత్రమే సాధ్యమన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని ఆరా తీశారు. బెల్ట్ రమేష్, ఎంపీటీసీలు ధనలక్ష్మి, శరవణ, మోహన్‌రెడ్డి, సర్పంచులు రవిరెడ్డి, సుజాత, మునస్వామి, రూబెన్, గోవింద్‌స్వామి, సురుటుపల్లి మాజీ ఆలయ ఛైర్మన్ ఏవీఎం మునిశేఖర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మస్తానమ్మ, మండలస్థాయి అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్‌ను అవమానించడం హేయమైన చర్య



ప్రజాశక్తి-గూడూరురూరల్: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి చెప్పుల దండ వేయడం హేయమైన చర్యని గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు కల్లూరు రవి అన్నారు. మంగళవారం గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరులోని తన స్వగహంలో మాట్లాడుతూ గుంటూరు జిల్లా పెదకాకాని మండలం ఉప్పలపాడులో ఎన్టీఆర్ విగ్రహానికి చెప్పులు దండ వేయడం దారుణమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో విగ్రహాలపై దాడులు జరగడం పరిపాటిగా మారిందని తెలిపారు. ఇటీవల కాలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం, ప్రభుత్వ సంస్థలకు ఉన్న పేర్లను మార్చడం, విగ్రహాలను తొలగించడం, ప్రస్తుతం ఎన్టీఆర్ విగ్రహానికి చెప్పులు దండ వేయడం ఈ ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఇలాంటి పనికిమాలిన చర్యలు చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

24న తిరుపతిలో దళిత శంఖారావం పాదయాత్ర



సమావేశంలో మాట్లాడుతున్న నరసింహయాదవ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఈనెల 24న తిరుపతి వేదికగా తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలోని దళితులందరితో కలిసి నగరంలోని ఎన్టీఆర్ కూడలి నుంచి బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్ తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళితుల భూములను అక్రమంగా వెనక్కు తీసుకొని ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారని, ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు ఏమాత్రం కేటాయింపులు చేయడం లేదని, సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లిస్తున్నారని, హౌసింగ్ నిర్మాణాలలో దళితులపై చూపుతున్న వివక్షతను వ్యతిరేకిస్తూ ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. తిరుపతి నగరంలో జగజ్జీవన్‌రామ్ భవనం నిర్మాణం కోసం తుడా నిధులతో టీడీపీ హయాంలో పునాదులు వేశామని.. వెంటనే ఆ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండు చేశారు. రాష్ట్ర ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు కాయం వెంకటరత్నం మాట్లాడుతూ దళితుల అభివద్ధిని పూర్తిగా వ్యతిరేకిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో కుమారమ్మ, గంగులయ్య, నాగరాజు, జగ్గయ్య, సుబ్బయ్య, పెంచలయ్య, రేవతి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం: ఆచార్య కె.రాజారెడ్డి



ప్రజాశక్తి - క్యాంపస్ : సంగీతం, క్రీడలు విద్యార్థుల మానసిక శారీరక వికాసానికి ఎంతో దోహదం చేస్తాయని శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.రాజారెడ్డి అన్నారు. రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ, సెట్విన్ ఆధ్వర్యంలో శ్రీ వివేకానంద స్వామి జయంతి సందర్భంగా జాతీయ స్థాయిలో జరిగే యువజన ఉత్సవాలలో అర్హత సాధించేందుకు జిల్లా స్థాయిలో నిర్వహించే యువజన ఉత్సవాలను సెట్విన్ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర సంగీత, నత్య కళాశాల లో మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు తరగతి గది పాఠ్యాంశాలతో పాటు సంగీతంలోనూ తమ ప్రావీణ్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బి.ఆర్ శిరీష మాట్లాడుతూ మనిషి ఆరోగ్యవంతుడిగా ఉండటానికి సంగీతం ఎంతో ప్రాముఖ్యమైందని వివరించారు. భారతదేశంలో అంతరించిపోతున్న ప్రాచీన కళలు , సంస్కతిని వెలికి తీయడంలో భాగంగా సెట్విన్ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సెట్విన్ సీఈవో డాక్టర్ వి.మురళీకష్ణ మాట్లాడుతూ యువ కళాకారులను ప్రోత్సహించేందుకు పోటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సంగీత నత్య కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్, 23వ వార్డు కార్పొరేటర్ వెంకటేశ్వర్లు, ఇన్‌కమ్‌టాక్స్ కమిషనర్ దుర్గేష్ సామ్రాట్, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, సురేంద్ర, మోహన్‌కుమార్, పాల్గొన్నారు.

అటవీ సంరక్షణ నియమాల ప్రతులు దగ్ధం



ప్రజాశక్తి-వెంకటగిరి: అటవీ భూమిలోని గనులు, ఖనిజాలను కార్పొరేట్లకు, బహుళజాతి సంస్థలకు దారాదత్తం చేయడానికి, గిరిజనులను, ఇతర అటవీ నివాసులను గెంటి వేయడానికి భారత ప్రభుత్వం సన్నద్ధమవుతోందని.. ఇందుకోసం అటవీ సంరక్షణ చట్టం-2022ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందని.. ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ, గిరిజన, రైతు కూలీ సంఘాల అఖిలభారత పిలుపుమేరకు రైతు కూలీ సంఘం(ఆం.ప్ర) ఆధ్వర్యంలో మంగళవారం దాచెరువు, పాలెంకోట గ్రామాల్లో చట్టప్రతులను తగలబెట్టట్టారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) జిల్లా సహాయ కార్యదర్శి వి.వి. రమణయ్య మాట్లాడుతూ గిరిజనులు దశాబ్దాల కాలం నుంచి పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల చట్టాలన్నింటినీ ఈ నూతన అటవీ సంరక్షణ నియమాలు -2022 నీరు గారుస్తోందన్నారు. భూమి, అడవులు, నీరు, భూగర్భ వనరులను కార్పొరేట్లకు ధారాదత్తం చేయడానికి మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలన్నారు. అడవులను, పచ్చదనాన్ని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో రైతుకూలీ సంఘం నాయకులు తిరుపాల్, వెంకటరత్నం, మల్లీశ్వరయ్య, స్త్రీ విముక్తి సంఘటన నాయకురాలు అజిత్ పాల్గొన్నారు.

సినీ హీరో కృష్ణకు ఘన నివాళి

చిత్ర పరిశ్రమకు, సినీఅభిమానులకు, ప్రేక్షకులకు తీరని నష్టం



ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఎక్కడైనా ఓ హీరోకి ఓ వ్యక్తి కానిగా ఉండటం సాధారణం ఓ కుటుంబం అభిమానులుగా ఉండటం ప్రత్యేకం కానీ ఆ వంశం మొత్తం ఓ హీరోకి అభిమానులే. అది సూపర్ స్టార్ నటశేఖర్ ఘట్టమనేని శివరామకష్ణ నాయుడికి మాత్రమే దక్కింది. జిల్లాకు చెందిన పాటూరు వంశీస్థులు వారు కుటుంబ సభ్యులు మొత్తం ఆయనకు ఫ్యాన్సీగా ఉన్నారు. వారందరూ మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. హైదరాబాదులో బుధవారం జరుగునున్న ఆయన అంత్యక్రియల్లో పాల్గొనేందుకు ఆ కుటుంబం మొత్తం సొంత ఖర్చులతో బయలుదేరింది.



తిరుపతి టౌన్: తెలుగు సినీహీరో సూపర్‌స్టార్ కష్ణ మతిపట్ల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) తిరుపతి జిల్లా కమిటీ సంతాపం తెలియజేస్తున్నది. ఆయన 340సినిమాలకు పైగా హీరోగా నటించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన అల్లూరి సీతారామరాజు లాంటి దేశభక్తి సినిమాలను నిర్మించారు. రాయలసీమకు కరువు వచ్చినప్పుడు సినీ ఇండస్ట్రీ జోలె పట్టి నిధులు వసూలు చేసినప్పుడు ఒక టీమ్ కు నాయకుడిగా కష్ణ ఉన్నారు. ఉదార స్వభావుడిగా సినీ పరిశ్రమలో ఆయనకు పేరుంది. ఆయన మతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మహేశ్ బాబు తదితర కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు.

21న జగనన్న క్రీడా సంబరాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఈనెల 21వ తేదీన జగనన్న క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నామని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి మంగళవారం తెలిపారు. ఇందులో భాగంగా స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఈ నెల 17వ తేదీన శ్రీకాళహస్తి నియోజకవర్గ 'ఓపెన్ టూ ఆల్ సెలెక్షన్స్' నిర్వహిస్తామని చెప్పారు. వాలీ బాల్, కబ్బడ్డీ, బ్యాడ్మింటన్, క్రికెట్(మెన్) క్రీడల్లో 18 ఏళ్లు నిండిన క్రీడాకారులను వారి ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. వివరాలకు ఫోన్‌నంబరు 9985667750 ను సంప్రదించాలని కోరారు.

పీహెచ్‌సీ వైద్యాధికారిగా చైతన్య



ప్రజాశక్తి-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల వైద్యాధికారిగా మంగళవారం డాక్టర్ చైతన్య నూతనంగా బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ దేదీప్తి ఉన్నత చదువులకు వెళ్లడంతో ఆస్థానంలో డాక్టర్ చైతన్య వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో వైద్యం అందించేలా పనిచేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కషి చేస్తామన్నారు. సిబ్బందికి సహాయ సహకారాలను అందిస్తూ వైద్య సేవ అందిస్తానని తెలిపారు.

వయోవృద్ధులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు రూరల్: పట్టణంలోని ఓం సాయిరాం చారిటబుల్ ట్రస్టులోని వయోవద్ధులకు శ్రీ కష్ణ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ బి.శ్యామసుందరరావు తల్లి వనమ్మ జాపకార్థం మంగళవారం పౌష్టికాహారంతోపాటు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు కిరణ్ చక్రవర్తి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవగా భావించి ఆయన చేస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. నిరంతరం ఇలాంటి సేవాకార్యక్రమాలు నిరాటంకంగా చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దాత మయూరి శ్యామ్‌యాదవ్, సీనియర్ రొటేరియన్లు పి.వి కృష్ణయ్య, దశరథరామిరెడ్డి, యన్.వి.రత్నం, రామ్‌ప్రసాద్, ఆశ్రమ నిర్వాహకులు కళ్యాణి పాల్గొన్నారు.

చెత్తతో సంపద తయారీ కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-వాకాడు: మండల కేంద్రంలోని చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని మంగళవారం తిరుపతి జిల్లా పంచాయతీల అభివృద్ధి అధికారి ప్రభాకర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చేలా ప్రతిఒక్కరూ పనిచేయాలని సూచించారు. ఎంపీడీవో గోపీనాథ్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వాకాడు పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరరావుకు సూచించారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: తిరుపతి లయన్స్ క్లబ్ అధ్యక్షులు భీమినేని మునికృష్ణనాయుడు ఆధ్వర్యంలో స్థానిక తిరుపతిలోని జీవకోన వద్ద క్రాంతినగర్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాశ్య విద్యాలయ అనాథ బాలికల వసతి సముదాయంలో విద్యార్థులకు గొడుగులు, దుప్పట్లు టవళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్బు అధ్యక్షులు మునికష్ణనాయుడు, కార్యదర్శి చిత్రమోహన్, ట్రెజరర్ ముబారక్‌బాషా, రాజేంద్రప్రసాద్, సభ్యులు మోహన్ సుందరం, లోకేష్‌బాబు, సాకం కష్ణమూర్తి, వసతి సముదాయం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: నారాయణవనం మండలంలోని సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాల వద్ద సీఐ సురేష్‌కుమార్, ఎఎస్ఐ జయరాం నాయక్ వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాల రికార్డులు పరిశీలించారు. డ్రైవింగ్ సమయంలో అన్ని వాహనాలకు రికార్డులతో పాటు డ్రైవింగ్ లైసెన్సులను కలిగి ఉండాలని సూచించారు. ఫోన్ మాట్లాడుకుంటూ వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాలతో రోడ్లపై దుర్గంధం



ప్రజాశక్తి-బీఎన్‌కండ్రిగ: మండలంలోని పుత్తేరి గ్రామ హరిజనవాడలో గంగమ్మ గుడి వద్ద రోడ్డుపై నీరు చేరి దుర్గంధం వెదజల్లుతోంది. నాలుగు రోజులుగా భారీ వర్షాలు పడటంతో వీధుల్లో మురుగునీరు చేరుతోంది. దోమల బెడద ఎక్కువవుతోందని వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

క్యాంపస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - క్యాంపస్ : చిల్డ్రన్స్ డే సందర్భంగా రీజినల్ సైన్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ తిరుపతి బాలోత్సవం కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ క్యాంపస్ పాఠశాల విద్యార్థులు పల్లవి, హేతిక తతీయ బహుమతులు సాధించి తమ ప్రతిభను చాటారు. పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు షకీనమ్మ విద్యార్థులను అభినందించారు. విద్యా ర్థులు తరగతి పాఠాలతో పాటు ఇతర సామాజిక, సాంఘిక, సైన్స్ కు సంబంధించిన సమకాలీన అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు మాధవీలత, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులపై వేధింపులు అరికట్టండి

ప్రజాశక్తి- గూడూరు: ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ వర్కర్లపై అధికారులు వేధింపులు అరికట్టాలని ధర్నా నిర్వహించారు. మంగళవారం గూడూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి కార్మికులు బయలుదేరి, గాంధీ బొమ్మ సెంటర్‌లోని గాంధీ మహాత్ముడికి వారి సమస్యలపై కరపత్రం అందజేశారు. అనంతరం రాజా వీధి, కుమ్మరి వీధి, పాత బస్టాండ్, కూరగాయలు మార్కెట్ వరకు, ప్రజలకు షాపుల యజమానులకు తమ సమస్యలపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం గౌరవ అధ్యక్షులు పి.మణి, జోగి శివకుమార్ ,బి.వి.రమణయ్య, సుబ్బయ్య, జిల్లా కార్యదర్శి బి. గోపీనాథ్, పట్టణ కార్యదర్శి డి. కోటేశ్వరరావు,బి. ప్రసాద్, బి.మురళి, పెంచలయ్య, శ్రీనివాసులు, రాఘవయ్య బి. హరి, పెంచల ప్రసాద్, శాంతి వర్ధన్ వెంకటరమణ, అంకయ్య, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-తడ: వాకాడు మండలం గునపాడు గ్రామానికి చెందిన శ్రీనివాసులు (24) వ్యవసాయ పని చేస్తూ ట్రాక్టర్ బోల్తా కొట్టడంతో మృతి చెందాడు. అందిన సమాచారం మేరకు తడ మండల పరిధిలోని పాముల కాలువ సమీపంలో ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న సమయంలో ట్రాక్టర్ దిగబడింది. దీంతో వేరే ట్రాక్టర్ సాయంతో లాగే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నం చేస్తుండగా అనుకోకుండా ట్రాక్టర్ తిరగబడడంతో డ్రైవర్ శ్రీనివాసులు బురద మట్టి కింద పడి మృతి చెందాడు.

సీనియర్ జర్నలిస్టు మధుకుమార్...



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరుకు చెందిన సీనియర్ న్యాయవాది, సీనియర్ జర్నలిస్ట్ మధుకుమార్ మతి తీరనిలోటని.. పాత్రికేయులుగా నిరుపేదలకు ఎన్నో సేవలందించారని పుత్తూరులోని జర్నలిస్టులు అన్నారు. గతనెల 29న పుత్తూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆయన చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళశారం మృతిచెందారు. ఆయన మృతికి జర్నలిస్టులు సంతాపం తెలిపారు.

అడుసుపాలెం అక్రమాలను అడ్డుకోవాలి

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం అడుసుపాలెం గ్రామంలో అధికార పార్టీ సాగిస్తున్న భూ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినుత కోరారు. మంగళవారం అడుసుపాలెం రైతులతో కలిసి ఆమె ఆర్డీవో రామారావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడుసుపాలెంలో 50 మంది రైతులకు చెందిన 40 ఎకరాల కోట్లు విలువజేసే భూములున్నాయని.. ఈ భూములను 70 ఏళ్లుగా అక్కడ రైతులు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. అయితే ఆ భూములను అధికార పార్టీ నేతలు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై కాజేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండు చేశారు. రాఘవయ్య, రవికుమార్‌రెడ్డి, సురేష్, గిరీష్, లోకేష్, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలను సందర్శించిన బియ్యపు పవిత్రరెడ్డి



ప్రజాశక్తి-రేణిగుంట:కృష్ణాపురం, ఆర్.మల్లవరం, కరకంబాడి-2 సచివాలయాలను రేణిగుంట వైసీపీ మండల ఇన్‌ఛార్జి పవిత్రరెడ్డి సందర్శించారు. రేణిగుంట మండలంలో గడప గడపకు వచ్చిన వినతుల పరిష్కారాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎమ్మెల్యేలను ప్రతి గడపకు పంపుతున్నారని.. ఇందులో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించా లన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి సచివాలయానికి రూ.20 లక్షలు ముఖ్యమంత్రి మంజూరు చేశారన్నారు. ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, ముద్దు రాయులు, కిషోర్, సుభాన్, రాజా, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, అధికా రులు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే విద్యార్థుల లక్ష్యాలు సాధ్యం

ప్రజాశక్తి-క్యాంపస్: విద్యార్థులు క్రమశిక్షణతోనే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని ఎస్ఎంపీఎస్‌జీ శ్రీనివాసమంగాపురం నారాయణ క్యాంపస్ స్కూల్ ప్రిన్సిపల్ తులసి అన్నారు. శ్రీనివాసమంగాపురంలోని వైస్ ప్రిన్సిపల్ వింధ్య త్రిశల ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వకత్వం, వ్యాసరచన, క్రీడా పోటీలను నిర్వహించారు. సమావేశంలో ప్రిన్సిపల్ తులసి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో నిరంతరం పరిశ్రమిస్తే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారన్నారు. విద్యతో పాటు విద్యార్థులకు అనేక ప్రామాణిక అంశాలపై, సైన్సు సమకాలీన అంశాలపైన అవగాహన కోసం క్విజ్ పోటీలను నిర్వహించామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, నిరోషా రెడ్డి, బోధనేతర సిబ్బంది స్వాతి, నిరోష, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలసీదారులకు వడ్డీ రేట్లు తగ్గించాలని ధర్నా

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పాలసీదారులు తీసుకున్న రుణాలకు వడ్డీ రేట్లు తగ్గించాలని.. ఎల్ఐసీ ఏజెంట్లు కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి రుద్రి మోహన్ మాట్లాడుతూ గత 75 రోజులుగా తమ న్యాయమైన కోర్కెల కోసం ధర్నాలు చేస్తున్నా స్పందించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో సుందరం, సుబ్రహ్మణ్యంరెడ్డి, మునిరాజా, మణిరాజు, పీఆర్‌సీ నాయుడు, శ్రీనివాసనాయుడు, యోగనందరెడ్డి, రామ్మూర్తి, ఢిల్లీ, మునికష్ణ, కేశవర్ధన్, గోవిందరెడ్డి, శివ, లక్ష్మీనారాయణ, దేవ, బాబు, మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి

ప్రజాశక్తి -బాలాయపల్లి: నిమ్మ రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి వస్తుందని ఉద్యాన విశ్వవిద్యాలయం, కషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ గోవిందరాజు అన్నారు. మంగళవారం మండలంలోని కాటంబేడు గ్రామంలో తిరుపతి జిల్లా వ్యవసాయ శాఖ ఉద్యాన అధికారులు ఆత్మ పథకంతో రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమ్మసాగు చేస్తున్న రైతులు సకాలంలో ఎరువులు వేయడంతో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారి సురేష్ , వెంకటగిరి క్లస్టర్ ఏడీ నాగార్జునసాగర్, ఏవో శిరీష పాల్గొన్నారు.

కలెక్టర్ కలిసిన వీఆర్‌ఓ సంఘ ప్రతినిధులు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: గ్రామ రెవెన్యూ అధికారుల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ప్రభుత్వ కార్యాలయ సమయాల్లో విధులు పూర్తిస్థాయిలో నిర్వహించి నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేస్తామని, ప్రభుత్వ సెలవులు ఉపయోగించుకునే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి వారిని కలసి జిల్లా సంఘాల నాయకులు మంగళవారం మధ్యాహ్నం వినతులను సమర్పించారు. చిత్తూరు ఉమ్మడి జిల్లా జనరల్ సెక్రటరీ నాగరాజు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ నల్లయ్య. అర్గనైజింగ్ సెక్రెటరీ రాఘవరెడ్డి, తిరుపతి డివిజన్ ప్రెసిడెంట్ చెంగలరాయులు, నాయుడుపేట డివిజన్ నుంచి మురళీకష్ణ. మనోజ్‌కుమార్, గూడూరు డివిజన్ అధ్యక్షులు రమణయ్యలు వినతిపత్రం అందించిన వారిలో వున్నారు.

ఏపీఐఐసీకి భూములు పరిశీలించిన జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి -తొట్టంబేడు: మండలంలోని బసవన్నగుంట గ్రామంలో మంగళవారం తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీ ఏపీఐఐసీకి భూములు పరిశీలించారు. ఈ ప్రాంతంలో 14.25 ఎకరాల భూమి ఉన్నట్లు గుర్తించిన ఆయన భూమికి సంబంధించిన రికార్డులతో పాటు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితిని పరిశీలించారు. భూమిని త్వరలో ఏపీఐఐసీకి అప్పగించడానికి కావాల్సిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భూముల సమగ్ర వివరాలను పంపాలని తహసీల్దార్ ను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుధీర్‌రెడ్డి, వీఆర్వోలు మువర్ణ, చిట్టిబాబు, మండల సర్వేయర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

తిరుపతిలో గల కేన్‌ఫిన్ హౌసింగ్ ఫైనాన్స్, తిరుపతి శాఖ వారి సూచనల మేరకు ఇచ్చు బహిరంగ ప్రకటన ఏమనగా.. **రేణిగుంట వాస్తవ్యులు, కె.వెంకటేశ్వర్లు గారి భార్య పి.ఉష గారు** దిగువ కనబరచిన స్థిరాస్తిపై సదరు స్థిరాస్తికి దఖలు పడి **రిజిష్టర్డ్ విక్రయపత్రం నెం.2151/2000, తేదీ: 24.07.2000 రేణిగుంట జిరాక్స్‌సెంటర్ వద్ద దారపోయినది.పై విషయమై రేణిగుంట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా తేదీ: 05.11.2022 వారు నాన్‌ట్రేసబల్ సర్టిఫికెట్‌ను తేదీ:10.11.2022 కూడా జారీ చేసినారు.** ప్రస్తుతం అందుబాటులో లేని పత్రముల ఆధారంగా గృహరుణ మంజూరి విషయమై పై వారలను సంప్రదించినారు.కావున సదరు స్థిరాస్తిపై ఎవరికేనీ ఆక్షేపణ అభ్యంతరాలున్న యెడల అట్టివారు ప్రకటన తేది నుండి 7 రోజులలోగా తమ ఆక్షేపణ అభ్యంతరాలను తగు సాక్షాధారములతో నాకు గానీ, ఏరియా మేనేజరు గారికి కానీ తెలుపగలరు. గడువులోగా ఎలాంటి ఆక్షేపణలు రాని యెడల ఎవరికీ ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి తదుపరి రుణ మంజూరీ విషయం పరిశీలించ బడును. గడువు మీరిన పిమ్మట వచ్చు ఆక్షేపణ, అభ్యంతరాలు పరిశీలించబడవని గమనించగలరు.

Schedule: CHittoor District, Sri Balaji Registration District. Tirupati,Renigunta Sub district and Mandal NO.7 Karakambadi group Renigunta Village Panchayat Ward No.16, Venugopalapuram Residential area, Sy.NO.395 House D.No.16-644 RCC House Bounded on East: House of P.Kalaiah, West : House of CH. Subramanyam and C.Nagaiah, North House of V.Krishnaiah, South: Raja Veedhi, In between this East to west: 18.75fts or 5.718mts. North to South: 28.75fts or 8.768 mts. admeasuring 539.06 sq.ft or 59.89 sq.yds of RCC House

ఎం.హరీష్, కేన్‌ఫిన్ హౌసింగ్ ఫైనాన్స్ వారి ప్యానెల్ న్యాయవాది, తిరుపతి, సెల్: 9949995779